# మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

**జగిత్యాల మే 1(ప్రజా మంటలు) :**పట్టణ 19వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నియోజకవర్గంలో 100కు పైగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దొడ్డువడ్లకు మద్దతు ధర పెట్టినా,ఎఫ్ సిఐ ధాన్యం సేకరణ కొనుగోలులో మాత్రం జాప్యం చేస్తుందని అన్నారు. రైతులు సైతం డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పౌర సరఫరాల శాఖ మంత్రి ధాన్యం సేకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చొరవ తీసుకుంటున్నారని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలించడంలో చొరవ



తీసుకోవాలని, ఏలాంటి సమస్య ఉన్న అధికారులు ప్రజా ప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. దేశంలో రాష్ట్రంలో పెట్రోలు డీజిలు కొరత వల్ల లారీలలో ధాన్యం తరలించడంలో కూడా కొంత జాప్యం ఒక కారణం కూడా అని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు..రైతులు అకాల వర్షాలు,ధాన్యం సేకరణ జాప్యం దృష్ట్యా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్మన్ సమైండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ లు ఏనుగుల లావణ్య రాజు,కూతురు శేఖర్,మాజీ ఏ ఎం సి చైర్మన్ లు కొలుగూరి దామోదర్ రావు నక్కల రాధా రవీందర్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్, కుసరి అనిల్,జిల్లా యూత్ అధ్యక్షుడు భీరం రాజేష్,సీనియర్ నాయకులుబాలముకుందం,రవీందర్ రావు,రాజు, సాగర్,గంగాధర్ ,మెప్మ ఏ ఓ శ్రీనివాస్, టి ఎంసీ రజిత,లావణ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

## బాల భరోసా పథకం ప్రారంభం

## ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల మే1( ప్రజా మంటలు) :**జిల్లా సమీకృత కార్యాలయంలో 'మే' డే సందర్భంగా "కార్మిక దినోత్సవం , బాల భరోసా కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నదని తెలిపారు. "బాల భరోసా" కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాదులో ప్రారంభించడం జరిగింది . జగిత్యాల జిల్లాలో మొట్టమొదటిసారిగా బాల భరోసా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే నషా విముక్తి, బాధితులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని, బాధితులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతంగా, విద్యావంతంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయిలోనే సేవలను



అందిస్తున్నామని తెలిపారు. ఆర్ బి ఎస్ కె కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఉన్నత స్థాయి వైద్య సేవలు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం విషయంలో కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవన నిర్మాణ కార్మికులకు బీమా, ఆర్థిక సహాయం, విద్యా ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, ఇటీవల జరిగిన మేళాలో అనేక మంది యువతకు ఉద్యోగాలు లభించడం సంతోషకరమని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా "బాల భరోసా" పథకం ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పిల్లల్లో ఉన్న వైకల్యాలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా వారి భవిష్యత్తును భద్రపరుస్తున్నామని అన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముఖ్యంగా మహిళలు, పిల్లలు, కార్మిక కుటుంబాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగాజిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా "బాల భరోసా" పథకం ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, 05 సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధి లోపాలు, వైకల్యాలను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. మేడే సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నుంచి ఉత్తమ ఉద్యోగిగా జిల్లా ఉపాధి కల్పన అధికారిని సత్తమ్మ అదేవిధంగా కార్మిక శాఖ నుంచి అనిల్ కదం, సహాయ కార్మిక అధికారి జగిత్యాల ట్రైనింగ్ డిపార్ట్మెంట్ నుంచి మహేష్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ లను ప్రశంసా పత్రాలతో, శాలువాలతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా ఉత్తమ పరిశ్రమ ఫ్యాక్టరీ విభాగం నుంచి ప్రభాత్ ఇండస్ట్రీస్ మెట్ పెల్లి సెలెక్ట్ చేసి మే డే సందర్భంగా సత్కరించడం జరిగింది.అనంతరం వివిధ సంస్థల్లో, శాఖల్లో ఫ్యాక్టరీల్లో కష్టపడి పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎంప్లాయిస్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, దివ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజ, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, జిల్లా లేబర్ ఆఫీసర్ సురేంద్ర కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఏ సిటి విద్యార్థులు, మహిళలు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే ఒక్కరోజు నిరాహార దీక్ష ను విజయవంతం చెయ్యాలి

## జగిత్యాల జిల్లా ఉద్యోగుల జేఏసీ

**జగిత్యాల మే 1(ప్రజా మంటలు) :** ఉద్యోగ ,గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు గార్ల పిలుపు మేరకు 05.05.2026 జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ వద్ద తలపెట్టిన ఒకరోజు నిరాహార దీక్ష విజయవంతం చేయుటకు గాను సన్నాహక సమావేశాన్ని జగిత్యాల రూరల్ మండల సమావేశం మందిరంలో లో జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న జెఏసి నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా



నాలుగు డిమాండ్లను..1. జూన్ రెండు లోపు పిఆర్సి ని అమలు చేయాలి2. పెన్షనర్ల మరియు ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలి3. హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలి 4. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. అలాగే 01.09.2004 కు ముందు నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుతం సిపిఎస్ లో ఉన్న ఉద్యోగులను వెంటనే పాత పెన్షన్ విధానం లోనికి తీసుకొని రావాలి. వీటితో పాటు పెండింగ్ లో ఉన్న మిగతా 64 డిమాండ్ల సాధనకు మే 5వ తేదీన చేపట్టబోయే ఒకరోజు నిరాహార దీక్ష ను విజయవంతం చేయుటకు గాను భాగస్వామ్య పక్షాలు పెద్ద ఎత్తున ఉద్యోగులతో తరలి వచ్చి దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వీరితోపాటు టిజిఈజెఏసి జిల్లా కో చైర్మన్లు ట్రెసా ఎండి.వకీల్, పిఆర్టియు బోయినపల్లి ఆనంద రావు, యాల్ల అమరనాథ్ రెడ్డి, టిఆర్టిఎఫ్ తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, డిటిఎఫ్ ఎన్నం రాంరెడ్డి, టిపిటిఎఫ్ రాంచంద్రం, గవర్ధన్, టీజీఆర్ఈఏ కొలిచాల రవీందర్, టిఎన్జీఓ సాహెద్ బాబు, రవి చంద్ర, రవీందర్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, శ్రీనివాస్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అరుణ, నారాయణ, వివిధ సంఘాల జిల్లా నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైద్యం ఉద్యోగం కాదు.. అంకితభావంతో చేసే సేవ

## మంత్రి దామోదర రాజనర్సింహ

## గాంధీ మెడికల్ కాలేజీలో 68వ బ్యాచ్ స్నాతకోత్సవం

**సికింద్రాబాద్,మే 01 ( ప్రజామంటలు):** వైద్య వృత్తి అనేది కేవలం ఒక సాధారణ ఉద్యోగం కాదని, అది జీవితాంతం మానవ సేవకు అంకితమయ్యే పవిత్రమైన కర్తవ్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీ 68వ బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థుల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 250 మంది 2020 బ్యాచ్ వైద్య విద్యార్థులకు ఎంబీబీఎస్ పట్టాలను ప్రదానం చేయడంతో పాటు గాంధీ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్, అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఇటీవల ఉస్మానియా ఆస్పత్రిలో 18 నెలల చిన్నారికి విజయవంతంగా కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేసిన గ్యాస్ట్రోఎంట్రాలజీ హెచ్‌వోడీ డాక్టర్ మధుసూదన్‌ను మంత్రి ఘనంగా సన్మానించారు. అలాగే గాంధీ ఐవీఎఫ్ సెంటర్‌లో చికిత్స



పొంది కవల పిల్లలకు జన్మనిచ్చిన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, వారికి మెరుగైన సేవలందించిన డాక్టర్ శోభ బృందాన్ని ప్రశంసించారు.గాంధీ చరిత్ర అమోఘంస్నాతకోత్సవ సభలో మంత్రి మాట్లాడుతూడ వైద్యులుగా పట్టా పుచ్చుకున్న విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో మెలిగి నైతికత, కరుణతో సేవలు అందించాలని సూచించారు. 170 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన గాంధీ ఆస్పత్రి కరోనా వంటి కష్టకాలంలో లక్ష మందికి పైగా రోగులకు చికిత్స అందించి ప్రాణదాతగా నిలిచిందని కొనియాడారు. ఇప్పుడు రూ. 40 కోట్లతో ఏర్పాటు చేసిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌లో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, 25 పడకలతో కూడిన ఐసీయూలు అందుబాటులోకి వచ్చాయని, ఇది రాష్ట్ర వైద్య రంగంలో మరో మైలురాయి అని మంత్రి పేర్కొన్నారు. తల్లి పాలు అందుబాటులో లేని శిశువుల కోసం మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు



చేయడం హర్షణీయమని, ఐవీఎఫ్ సేవలను మరిన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు విస్తరిస్తామని భరోసా ఇచ్చారు.ఆరోగ్య రంగానికి పెద్దపీటరాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గత రెండేళ్లలో కొత్తగా 9 మెడికల్ కాలేజీలతో పాటు పలు నర్సింగ్, పారామెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చామని మంత్రి వివరించారు. పీజీ సీట్ల పెంపుతో పాటు వైద్య విద్యార్థుల స్టైఫండ్‌ను 15 శాతం పెంచినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, వైద్య ఖర్చుల భారం ఏ కుటుంబంపై పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రమేష్ రెడ్డి, డీఎంఈ నరేంద్ర కుమార్, ప్రిన్సిపాల్ ఇందిరా, సూపరింటెండెంట్ డాక్టర్ వాణి,ప్రొఫెసర్లు,ఆర్ఎంవోలు,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల కేంద్రంలో మేడే కార్మికుల దినోత్సవం



**గొల్లపల్లి మే01ప్రజా మంటలు :** గొల్లపల్లి మండల కేంద్రం లో కార్మికుల డే సందర్భంగా సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్మికులు అంబేద్కర్ చౌరస్తా నుండి గ్రామ పంచాయతీ వరకు ఆటో కార్మికులు భారీగా ర్యాలీ నిర్వహించారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిల్ ఎల్లయ్య జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది మధ్యాహ్న భోజన కార్మికులు ఆటో,హమాలీ కార్మికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం 8 గంటల పని దినాలు ఆదివారం సెలవు ఇవ్వాలని ప్రభుత్వాలు మారిన మా బతుకులు మారిందేం లేదని అన్నారు జఇప్పటికైనా ప్రభుత్వాలు మీరిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు

## నందిని సిధారెడ్డిని సన్మానించిన తుల రాజేందర్



**హైదరాబాద్ మే 01 (ప్రజా మంటలు):**కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. నందినీ సిధారెడ్డి గారిని తులగంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా. తుల రాజేందర్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సాహిత్య రంగంలో డా. నందినీ సిధారెడ్డి చేసిన సేవలను ఆయన కొనియాడారు. తెలుగు సాహిత్యానికి ఆమె అందిస్తున్న విశిష్ట కృషి అభినందనీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

# పరస్పర సహకారంతో కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి: జడ్జి మాధవి

**మెటుపల్లి, మే 01 (ప్రజా మంటలు):**కేసుల సత్వర పరిష్కారం కోసం న్యాయవాదులు మరియు న్యాయస్థానం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని మెటుపల్లి జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి సూచించారు.శుక్రవారం మెటుపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన




పరిచయ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బార్-బెంచ్ సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి తాను పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కొండా ప్రవీణ్ కుమార్, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, బర్ల లక్ష్మణ్, ఎండీ వలీయొద్దీన్, కంతి మోహన్ రెడ్డి, ఏలేటి నరేందర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, బద్దం లక్ష్మా రెడ్డి, పుప్పాల భానుమూర్తి, ఒజ్జెల శ్రీనివాస్, వేముల సునీల్, కటకం వేణుగోపాల్, తోగిటి రాజశేఖర్, పుప్పాల లింబాద్రి, జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, రాంపల్లి జగన్, నీరటి రమణ, కోటగిరి చైతన్య, మాలేపు సంధ్యా రాణి, పురుషోత్తం, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేనలోకి మాజీ మంత్రి బోడ జనార్దన్ చేరికకు రంగం సిద్ధం

### అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ



**హైదరాబాద్, మే 01 (ప్రజా మంటలు):**మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు బోడ జనార్దన్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో చేరేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా త్వరలోనే తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్‌లో అధికారికంగా చేరనున్నట్లు తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.బోడ జనార్దన్ రాజకీయ ప్రస్థానంలో చెన్నూరు నియోజకవర్గం కీలకంగా నిలిచింది. ప్రస్తుత మంచిర్యాల జిల్లా చెన్నూరు అసెంబ్లీ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అలాగే ఎన్.టి. రామారావు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

## తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఘనంగా మే డే వేడుకలు

### పార్టీ, కార్మిక జెండాలు ఎగురవేసిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, మే 01 (ప్రజా మంటలు):**ప్రపంచ కార్మిక దినోత్సవం 'మే డే' వేడుకలను శుక్రవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మే డే జెండాతో పాటు కార్మిక జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్మికులు, కర్షకులకు మే డే శు



భాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల హక్కుల కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, తెలంగాణ రక్షణ సేన మరియు తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా మే డే వేడుకలు



**కరీంనగర్, మే 01 (ప్రజా మంటలు):**అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని ఆర్టీసీ డిపో-1, 2 మరియు బస్ స్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు.కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆర్టీసీ జెండాను ఆవిష్కరించారు. ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్మికులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కార్మిక అమరవీరులకు నివాళులు అర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, 11% వేతన పెంపు, కార్మిక సంఘాల ఎన్నికలకు అనుమతి వంటి నిర్ణయాలను స్వాగతించారు. గతంలో దీర్ఘకాల సమ్మె జరిగినప్పటికీ పరిష్కారం కాలేదని, ప్రస్తుతం తక్కువ సమయంలో సమస్యలు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, యూనియన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాల భరోసా పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల మే 1( ప్రజా మంటలు) :** జగిత్యాల కలెక్టరేట్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి బాల భరోసా పథకాన్ని



ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఈ పథకంలో 33 ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల సమస్యలు ఉన్న 26 మంది 0 - 5 సంవత్సరాలు ఉన్న అంగన్వాడి చిన్నారులను ఎంపిక చేసి వీరికి ఆర్ బి ఎస్ కే మరియు వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల చేతప్రత్యేకంగా పరిశీలించడం జరిగింది. చిన్న చిన్న సమస్యలు అయితే ఇక్కడే పరిష్కారం చూపడం, పెద్దగా ఉంటే రిఫర్ చేయడం వంటివి చేయడం జరుగుతుందని డిఎంహెచ్ఓ సుజాత వివరించారు. దీనితోపాటు కలెక్టరేట్లో చిన్నపిల్లల కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా క్రెష్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, వయో వృద్ధుల శాఖ డైరెక్టర్ శైలజా, జిల్లా వైద్యాధికారి సుజాత, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మెడికల్ ఆఫీసర్ లు, స్పెషలిస్ట్ డాక్టర్ లు, ఆర్ బి ఎస్ కె టీమ్, జిల్లా వైద్యాధికార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో బల్కంపేట రేణుక ఎల్లమ్మ అమ్మవార్లు





**సికింద్రాబాద్,మే 01 ( ప్రజామంటలు):**బల్కంపేట రేణుక ఎల్లమ్మ,పోచమ్మ ఆలయం శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకొని భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఈసందర్భంగా ఆలయ పండితులు అమ్మవార్లను వివిద రకాల పుష్పాలు,పండ్లు,రంగు,రంగుల గాజులు,స్వర్ణ అభరణాలతో విశేషంగా అలంకరించారు. అమ్మవార్ల సుందర రూపం చూసి భక్తులు తన్మయం చెందారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవార్లకు పూజలు చేసి, తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

